https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 8
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం/జనవరి/6/2023
https://vijayamdaily.com

## అడ్డదారిలో ఆంధ్రాకు..
# ఆయిల్‌ఫామ్ మొక్కలు



- రైతులకు అందాల్సిన మొక్కలు దారిమళ్లిస్తున్న కొందరు వ్యక్తులు
- లక్షల్లో అక్రమాలు.. అయిన పట్టించుకుని అధికారులు
- వాహనాలు దొరికిన చర్యలు శూన్యం
- పిటిషన్ ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులు
- మొక్కల అక్రమరవాణా విషయంలో విచారణేది..?
- పాత్రదారులేవ్వరు..? సూత్రదారులేవ్వరు..?
- పట్టుకోవాల్సిందేవర్ని.. పట్టుకుందేవ్వర్ని..?
- బాధ్యతేవరిది..బలైందేవరు..?

మిగతా 2లో..



(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)
ఆయిల్ పామ్ మొక్కల నర్సరీలు అక్రమాలకు నిలయంగా మారాయి.. రైతులకు అందాల్సిన ఆయిల్ పామ్ మొక్కలను కొంత మంది వ్యక్తులు అడ్డదారుల్లో అక్రమంగా వ్యాపారం చేస్తున్నారు.. వేలాధి మొక్కలను ఆంధ్రాకు రవాణా చేయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.. ఈ వ్యాపారం కొందరి ఉద్యోగుల మద్దతుతో కొనసాగిస్తుండగా,

## సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ కు
# శ్రీ రామరక్ష

-పాల్వంచ-కొత్తగూడెం ఉమ్మడి పట్టణాలను అభివృద్ధి చేస్తాం
-రాష్ట్ర ప్రభుత్వం పథకాలను పంచుతుంటే..
కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచుకుంటూ పోతుంది
-ప్రజా సంక్షేమమే మా లక్ష్యం
-అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న
సీఎం కేసీఆర్ టీమ్ ను ఆశీర్వదించండి
-కొత్తగూడెంలో పిలుపునిచ్చిన మంత్రి అజయ్ కుమార్
-కొత్తగూడెం, పాల్వంచలో పలు అభివృద్ధి పనులకు
శంకుస్థాపన చేసిన మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మిగతా 3లో..



(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి–విజయంన్యూస్)
సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ కు శ్రీరామరక్ష అని రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొత్తగూడెం పట్టణంలోని గణేష్ టెంపుల్ నుండి ప్రగతి నగర్ వరకు రూ. 2కోట్లతో చేపట్టనున్న బ్లాక్ టాప్ (బీటీ) రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

# 'పేట కాంగ్రెస్'లో అధిపత్య పోరు

-మండలానికి ఇద్దరు ముగ్గురు అధ్యక్షులు
-నాయకుడేవ్వరో అర్థంకాక అయోమయం పార్టీ శ్రేణులు
-నిశబ్ధం పాటిస్తున్న అగ్రనాయకత్వం

(శివనాగిరెడ్డి,చంద్రుగొండ–విజయంన్యూస్)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవుల్లో ఆధిపత్య పోరు కొనసాగుతుంది. మండలానికి తాజా, మాజీలు మేమే అధ్యక్షులు మని చెప్పుకుంటూ పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట, అశ్వరావుపేట మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో గతంలో పార్టీ మండల

మిగతా 2లో..



## భూసేకరణ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో,కలెక్టర్

ఖమ్మం, రఘునాథపాలెం, జనవరి 5(విజయంన్యూస్):
కొండపల్లి (విజయవాడ) నుండి కాజీపేట సెక్షన్ వరకు 3వ రైల్వే లైన్ విద్యుద్దీకరణ తో పాటు ఏర్పాటుకు గాను ఖమ్మం జిల్లాలో అవసరమగు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం అర్బన్ మండలంలో 3వ రైల్వే లైన్ భూ సేకరణ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక నర్తకి థియేటర్ వద్ద, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ క్రింద ప్రాంతాన్ని కాలినడకన

మిగతా 2లో..

## 3వ రైల్వేలైన్ కోసం..
# భూ సేకరణ



# అడ్డదారిలో ఆంధ్రాకు ఆయిల్ పామ్ మొక్కలు

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడో అక్రమ వ్యాపారం బెడిసికొట్టిన నేపథ్యంలో కొత్త డ్రామాకు తెరలేపినట్లుగా కనిపిస్తోంది.. అర్థరాత్రి మొక్కలను రవాణా చేసేందుకు నర్సరీ వద్దకు వచ్చిన వాహనాలను అధికారులు సీజ్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించగా, వారిపై చర్యలు తీసుకున్న పరిస్థితి ఇప్పటి వరకు కనిపించలేదు. కేసు అయ్యిందో లేదో కూడా తెలియదు..? కానీ రైతులకు అందాల్సిన మొక్కలు మాత్రం దొడ్డిదారిన ఆంధ్రకు వెళ్లిపోతున్నట్లు తెలుస్తోంది. అసలు ఏం జరిగింది..? ఎందుకు నర్సరీలు అక్రమాలకు నిలయంగా మారాయో..? ఒక సారి ఈ కింది వార్తను చదవండి..

ఒక వైపు తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ వ్యవసాయ సాగుపై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటోంది.. పామాయిల్ కు విదేశాల్లో, మన దేశంలో మంచి డిమాండ్ ఉండటంతో పామాయిల్ మొక్కల సాగుపై రైతులు ద్రుష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవగాహణ కార్యక్రమాలను చేపట్టింది. అంతే కాకుండా విదేశాల నుంచి మొక్కలను డంప్ చేసి లక్షల్లో ఖర్చు చేసి రైతులకు సబ్సిడీపై మొక్కలను పంపిణి చేస్తోంది. ఆ మొక్కల సాగు కోసం ప్రభుత్వం రైతులకు అవగాహణ కల్పిస్తోంది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయిల్ ఫెడ్ అధికారులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంటల సాగు పెరిగింది. రైతులు ఎకరాల కొద్ది వ్యవసాయ భూమిలో పామాయిల్ పంటలను సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. పెద్దపెద్ద బడా నాయకులు కూడా ఆయిల్ పామ్ పంటల సాగు కోసం సంబంధిత అధికారులను ఆశ్రయిస్తున్నారు. అందుకు గాను మొక్కలను నాటేందుకు, వాటిని పెంచేందుకు కావాల్సిన అధికారులను ప్రభుత్వం పంపిస్తున్నారు.

**విదేశాల నుంచి దిగుమతి**

ఖమ్మం జిల్లాలో పామాయిల్ పంట సాగు పై రైతులు మక్కువ చూపుతుండటంతో ఆయిల్ పామ్ వ్యవసాయ సాగు పెరిగింది. వందలాధి మంది రైతులు వేలాధి మొక్కలను సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులు ఈ ఏడాది ప్రతి ఏడాది కంటే ఎక్కువ మొక్కలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ మొక్కలు తెలంగాణ రాష్ట్రంలో కాదు భారత దేశంలో కూడా ఈ మెక్కలు పెరిగ అవకాశం లేదు. దీంతో సంబంధిత ఆయిల్ పెడ్ అధికారులు ఇండోనేషియా, థాయ్ లాండ్, మలేషియా వంటి విదేశాల నుంచి నారును దిగుబడి చేసకుని, మన జిల్లాలో ఉన్న నర్సరీల్లో ఏడాది పాటు పెంచిన అనంతరం రైతులకు మొక్కలను పంపిణి చేస్తారు. ఒక్కోక్క మొక్క రూ.20 రూపాయల చొప్పున దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

**జిల్లాలో6.70 లక్షల మొక్కలు పంపిణి**

ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగుబడి పెరగడంతో పెద్ద సంఖ్యలో రైతులు మొక్కలను తీసుకెళ్లేందుకు వస్తున్నారు. అందుకుగాను రైతులకు సరిఫడ మొక్కలు పంపిణి చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసి పంపిణి చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 50వేల ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.24 వేల ఎకరాలకు మొక్కలను అందించాల్సి ఉండగా 14వేల మొక్కలను పంపిణి చేశారు. మార్చి 31లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5వేల మంది రైతులకు 5.70 లక్షలు టార్గెట్ ఉండగా, 6.70 లక్షల మొక్కలను ఈ ఏడాది రైతులకు అందించేందుకు సిద్దంగా ఉన్నామని ప్రభుత్వాధికారులు, నాయకులు చెబుతున్నారు. అయితే ఎకరానికి రైతులకు 57మొక్కలను పంపిణి చేస్తారు. అయితే ప్రతి మొక్కకు రూ.20 చొప్పున రైతులకు చెల్లించాల్సిన అవసరం ఉంటది. కానీ కొందరు అధికారులు, సిబ్బదిచేతివాటం ఫలితంగా మొక్కలు అక్రమ దారుల్లో ఆంద్రాకు తరలిపోతున్నాయి.

**అక్రమాలు ఇలా జరిగాయంటూ ఫిర్యాదు**

సత్తుపల్లి నియోజకవర్గంలోని వీ.ఎం బంజర మండలంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరీలో అక్రమాలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. మొక్కలను తరలించుకునేందుకు వాహనాలు కూడా నర్సరీలోకి వచ్చిన పరిస్థితి ఉంది. దీంతో సమాచారం తెలుసుకున్న అధికారులు సంఘనట స్థలానికి వెళ్లి ఆ మూడు వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు వ్యక్తులను సమగ్రంగా విచారణ చేసిన పోలీసులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**అక్రమాలు ఎలా సాధ్యం..?**

సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆయిల్ పామ్ నర్సరీలు ఉన్నాయి. ఆ నర్సరీలకు బయట వారికి ప్రమేయం ఉండదు. ప్రతి మొక్కకు లెక్క చూపించి, ఆ తరువాత వాటిని ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది. చాలా జాగ్రత్తగా సెక్యూరిటి ఉంటుంది. వాచిమెన్ సిబ్బంది అక్కడే ఉంటారు. అయినప్పటికి మొక్కలు దారి తప్పుతున్నట్లు కనిపిస్తోంది. ప్రతి ఏడాది ఇదే సమస్య ఉన్నప్పటికి ఎక్కడ కూడా బయటకు పొక్కలేదు. అధికారులు, సిబ్బంది చాలా జాగ్రత్తగా మెయింటెన్స్ చేశారు. ఈ క్రమంలో బయటకు వస్తుందని భావించిన ఆయిల్ ఫెడ్ అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో మొక్కలను దొంగలించేందుకు ప్రయత్నం చేశారని, ఫిర్యాదు చేశారు. అయితే ఇంత గట్టి బందోబస్తు ఉన్న ఆయిల్ ఫెడ్ నర్సరీలోకి లారీలను, డీసీఎంలను లోపలకు పంపించే అవకాశం ఉంటుందా..? అధికారులకు తెలియకుండా ఎందుకు ఆ వాహనాలు బయటకు వచ్చాయి.. అనే విషయాలపై చర్చ జరుగుతుంది..

**గతంలో ఇలా**

గతేడాది అశ్వరరావుపేట రెండు సంఘటనలు జరిగాయి. రెండు వేర్వేరు ఘటనల్లో ఒక రైతు మంజూరైన మొక్కలను, మరో రైతుల పొలంలో సాగు చేశారు. ఈ విషయంలో వేరువేరుగా కేసలు నమోదు చేశారు. అందులో కేసులు నమోదైన వారికి అండగా పెద్దపెద్ద రాజకీయ నాయకల అండ ఉన్నట్లు తెలుస్తోంది. పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల నర్సరీ నుంచి ఈనెల 2న అర్ధరాత్రి సమయంలో పామాయిల్ మొక్కలను దొంగతనం చేస్తున్న ముగ్గుర్ని పోలీసులు పట్టుకున్నారని. మొక్కలు తరలించేందుకు తీసుకవచ్చిన టిప్పర్, రెండు మినీ వ్యాన్లలను పోలీసులు గుర్తిస్తారు. అలాగే గతేడాది నవంబర్ రెండవ వారంలో సత్తుపల్లి మీదగా ఏపీ వైపు ట్రాక్టర్ లోమొక్కలు అక్రమంగా తరలించడాన్ని గుతించిన కొందరు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆ తరువాత ఏలూరి జిల్లా జిల్లా పోతునూరులోని ఒక పామాయిల్ తోటలో ఉంచిన 600 మొక్కలను రికవరీ చేసి తీసుకొచ్చారు. అయితే ఇద్దరు నర్సరీ ఇన్ చార్జీలను డ్యూటీ నుంచి తొలింగారు. జనవరి 2న జరిగిన విషయంలో వాచిమెన్, కాపలదారులపై చర్యలు తీసుకునేందుకుప్రభుత్వం సిద్దమైంది.

**ఇంత జరుగుతున్న చర్యలేవి**

ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ మొక్కల రవాణా విషయంలో అక్రమాలు జరుగుతున్నట్లు వరస ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం సబ్సీడిపై ఒక్కోక్క మొక్కకు రూ.20 చొప్పున విక్రయించేందుకు రైతులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు వరస క్రమంలో మొక్కలను పంపిణి చేయాల్సి ఉంటుంది. కానీ అధికారులు మాత్రం ఇష్టానుసారంగా రైతులకు మొక్కలను పంపిణి చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఖమ్మం జిల్లా రైతులకు సంబంధించిన మొక్కలను కొంత మంది వ్యక్తులు సిబ్బందిని మంచిగా చేసుకుని రైతులకు అందాల్సిన మొక్కలను అడ్డదారుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలిస్తున్నారు. రూ.20 చొప్పున రైతులకు సబ్సిడీ ద్వారా మొక్కలను ఇవ్వాల్సి ఉండగా, కొంత మంది ఉద్యోగులు ఒక్కోక్క మొక్కకు రూ.500 చొప్పున విక్రయాలు చేసుకుంటున్నారని తెలుస్తోంది. తద్వార సుమారు 10 నుంచి 20 లక్షల వరకు దోచుకుంటున్నట్లు సమాచారం. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటని అధికారుల ప్రమేయంతోనే ఇలాంటి తప్పుడు ప్రచారం సాధ్యమైందని చెబుతున్నారు. ఫుల్ సెక్యూరిటీ ఉన్న మొక్కల పంపిణి వద్దకు అక్రమాలు, అవినీతి ఎలా జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి వాహనాలు నర్సరీలోకి వచ్చే వరకు అధికార్లు కండ్లు మూసుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. అధికారుల ప్రోద్భలంతోనే మొక్కల అక్రమ రవాణా కొనసాగుతుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. బయటకు పొక్కిందనే సమాచారం రావడంతో అధికారులు ఈ సంఘనను వాచ్ మెన్లు, సైట్ ఇంచార్జుల పైభారం వేసి సైలెంట్ గా ఉన్నారు.

**సమగ్ర విచారణ అవసరం ..?**

తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయానికి దిక్చూచిగా మారబోతున్న పామాయిల్ పంటల సాగు పై ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు మంచి జరుగుతున్న తరుణంలో నర్సరీల్లో పనిచేసే కొందరు ఉద్యోగులు మాత్రం కావాలనే అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవలే రెండు రోజుల క్రితం వీ.ఎం.బంజర మండలో మొక్కలను మూడు వాహనాలు రావడం తరలించేందుకు ప్రయత్నం చేశారని తెలుస్తోంది. గతంలో కూడా ఇలాగే జరిగింది. అందుకే మొక్కల పంపిణి కార్యక్రమంలో అక్రమాలు జరిగాయని ప్రచారం అవుతున్న నేపథ్యంలో సమగ్రవిచారణ చేసి అందుకు సంబంధించిన పాత్రదారులేవ్వరు.. సూత్రదారులేవ్వరు అనే విషయంపై సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఉందని, తప్పు చేస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రజలు కోరుతున్నారు.

# పేట కాంగ్రెస్‌లో అధిపత్య పోరు

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షులుగా ఎంపిక చేశారు. పార్టీ సభ్యత్వ నమోదాలలో అత్యధికంగా చేసిన వారిని గుర్తించి డిసిసి ఇటీవల పలువురికి మండల అధ్యక్షులుగా కేటాయిస్తూ నియామక పత్రం జారీ చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఇద్దరు వ్యక్తులు మండల అధ్యక్షులుగా చలామణి అవుతున్నారు. చంద్రుగొండలో ముగ్గురు వ్యక్తులు మండల అధ్యక్షులుగా చెప్పుకోవడం గమనర్హం. గతంలో పార్టీ మండల అధ్యక్షులుగా సాబీర్ హుస్సేన్ కొనసాగుతుండగా సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య దారం గోవిందరెడ్డికి మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది జీర్ణించుకోలేని మండల స్థాయి సీనియర్ నేతలు ఇటీవల మండల స్థాయిలో చంద్రుగొండలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్ని పంచాయతీల కార్యకర్తలు యువజన నేత కేసు బోయ నరసింహారావును మండల అధ్యక్షునిగా ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో మండల అధ్యక్షుని పదవి రేసులో ముగ్గురు వ్యక్తులు ఉండడంతో ఎవరు అనేది తెలియక కార్యకర్తలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదే తరహాలో నియోజకవర్గంలోని మిగిలిన నాలుగు మండలాల్లో ఇద్దరు వ్యక్తులు చొప్పున తామే అధ్యక్షులు మని ప్రకటించుకుంటూ కార్యకర్తలను సమయత్వం చేసుకుంటున్నారు.

**అయోమయంలో కార్యకర్తలు**

తామే మండల అధ్యక్షులు మని ప్రకటించుకుంటున్న నేతలతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ఎవరు అధ్యక్షులని విషయం కార్యకర్తలకు ప్రశ్నార్థకంగా మారింది. మండలంలో పార్టీ పరంగా చేపట్టే కార్యకలాపాలలో ఎవరికి మద్దతు ఇవ్వాలని కార్యకర్తలు సమాలోచనలులో పడ్డారు. నేటికి డిసిసి అధ్యక్షులు నియోజకవర్గంలో మండల వారీగా సమావేశాలు నిర్వహించకపోవడంపై కార్యకర్తలలో చర్చనీయాంసంగా మారింది. ఎవరికి మద్దతు ఇవ్వాలో తెలియకుండా కార్యకర్తలు ఆలోచనలో పడ్డారు.

**పట్టించుకోని జిల్లా కాంగ్రెస్ కమిటీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో మార్పులు చెందుతున్న డిసిసి అధ్యక్షులు సరైన నిర్ణయం ప్రకటించకపోవడంతో కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో ఇద్దరు,ముగ్గురు చొప్పున అధ్యక్షులు రేసు లో ఉండగా డిసిసి అధ్యక్షులు ఒకరే ఉన్నారని చెప్పి ఎందుకు ప్రకటించలేదని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై పలువురు టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. ఇది ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో గట్టు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది.

**టికెట్ రేస్ లో పోటీ**

అశ్వరావుపేట నియోజకవర్గం వర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు టికెట్టు కైవసం చేసుకునేందుకు పోటీ పడుతున్నారు. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి జడ్పిటిసి సున్నం నాగమణి, మాజీ ఎమ్మెల్యే వాగేల మిత్ర సేన వారసులైన వగెల పూజ బరిలో ఉన్నారు. ఎవరికి టికెట్ వచ్చినా కార్యకర్తలు వారికి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్టీ టికెటు సాధించడంలో పై ముగ్గురు పోటీ పడుతున్నారు. వారి వారి రాష్ట్రస్థాయి నేతలను కలుసుకొని పైరవీలు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు.

# 3వ రైల్వేలైన్ కోసం..భూ సేకరణ

(మొదటిపేజీ తరువాయి)

ట్రాక్ వెంబడి సారధి నగర్, బురహాన్ పూర్ తదితర ప్రాంతాలు, కోల్పోవుచున్న ఇండ్లు, కట్టడాలను కలెక్టర్ పరిశీలించారు. రైల్వే లైన్ ఎక్కడి వరకు వస్తుంది, ఎంత మేర భూ సేకరణ అవసరం ఉంటుంది అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారి ఎంత మేర సేకరణలో వెళ్తుంది, తిరిగి రహదారికి భూసేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్, ఇతర కట్టడాలు ఎంత మేర ప్రభావితం అవుతాయి అడిగి తెలుసుకున్నారు. రైల్వే గేటు వద్ద నుండి ట్రాక్ పై నడుచుకుంటూ వెళ్లి ట్రాక్ ప్రక్క నున్న నీటి నిల్వలు ఎలా తొలగించాలి, డ్రయినేజికి సమస్యలు తలెత్తకుండా ఏ ఏ చర్యలు చేపట్టాలి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ శిబిర కార్యాలయం భూ సేకరణలో ఎంత మేర నష్టం వాటిల్లుతుందో అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ కట్టడాలు, ఇతరాలు ప్రభావితం అయ్యేది సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొండపల్లి (విజయవాడ) నుండి కాజీపేట సెక్షన్ వరకు 3వ రైల్వే లైన్ విద్యుద్దీకరణ తో పాటు ఏర్పాటుకుగాను జిల్లాలో భూసేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, కామేపల్లి మండలాలకు చెందిన 30 గ్రామాల నుండి 117.19 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. ఇట్టి భూసేకరణలో భాగంగా ఖమ్మం అర్బన్ మండలంలోని ఖమ్మం రెవిన్యూ గ్రామం నందు సుమారు 1.10 ఎకరాలు, బురహాన్ పురం రెవిన్యూ గ్రామం నందు 1.16 ఎకరాల సేకరణ చేపట్టాల్సి ఉందన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, రైల్వే డివిజనల్ ఇంజనీర్ టి. సూర్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, టౌన్ ప్లానింగ్ అధికారులు వసుంధర, వికాస్, సంతోష్, రెవిన్యూ అధికారి జి. శ్రీనివాసరావు అధికారులు తదితరులు ఉన్నారు.

# సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ కు శ్రీ రామరక్ష






(మొదటిపేజీ తరువాయి)

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోరూ.41 లక్షలతో ఆర్టీసి బస్టాండ్ మరమ్మత్తులు మరియు నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించిన నూతన సూపర్ లగ్జరరీ బస్ లను పాల్వంచ బస్టాండ్ నందు జెండా ఊపి ప్రారంభించారు. పాల్వంచ పట్టణ కేంద్రంలోని రూ.5కోట్లతో చేపట్టనున్న అంబేద్కర్ సెంటర్ నుండి అల్లూరి సెంటర్ వరకు, పాల్వంచ కిన్నెరసాని డ్యాం రహదారి వరకు విద్యుత్ స్తంభాలు, నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి పరచి సెంట్రల్ డివైడర్, విద్యుత్ దీపాలంకరణ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం పట్టణంలో జీవో నెంబర్ 58 ద్వారా ధరఖాస్తు చేసునున్న అర్హులైన పేదలకు మంజూరైన ఇళ్ళ పట్టాలను స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు తో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పట్టాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గాల అభివద్ధి కోసం ఎన్నో నిధులను మంజూరు చేసిందన్నారు. ఖమ్మం జిల్లా తరహాలోనే భద్రాద్రికొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో సంక్షేమాభివృద్ధి పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కొత్తగూడం, పాల్వంచ పట్టణాలకు భారీగా నిధులు మంజూరు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, సికింద్రబాద్, వరంగల్, హన్మకొండ తరహాలోనే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు కలిసుంటాయని ఆ పట్టణాలను అద్భుతంగా అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే అనేక నిధులు మంజూరు చేశారని అన్నారు. పాల్వంచ కు మంచి అద్భుతమైన కలెక్టరేట్ మంజూరైందని, తద్వారా పాల్వంచ సమీప ప్రాంతాలన్ని అద్భుతంగా అభివద్ధి చెందడం ఖాయమన్నారు.

**వనమాను ఆదర్శంగా తీసుకుని పనిచేద్దాం: మంత్రి పువ్వాడ**



కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఈ వయస్సులో కూడా ప్రజల కోసం ఆలోచిస్తూ, ప్రజల కోసం పని చేస్తున్నారని అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఆయన అనుభవానికి సీఎం కేసీఆర్ కూడా గౌరవిస్తారరని, ఆ గౌరవంతోనే అనేక నిధులను సీఎం కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు. సీఎంను కలిసినప్పుడు వనమా వెంకటేశ్వరరావు ఒకదాని వెంట ఒక్కటి..ఒకదాని వెంట మరోక్కటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలను అందిస్తుంటారని, ఆయన్ను చూసి సీఎం కేసీఆర్ పట్టువీడని విక్రమార్కుడు అని అంటుంటారని కొనియాడారు. అలాంటి పనిరాక్షసుడు వనమా వెంకటేశ్వరరావు అని, అందుకే ఇప్పుడు



పనిచేసే యువఎమ్మెల్యేలంతా వనమాను ఆదర్శంగా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

**బీజేపీ పై మండిపడిన మంత్రి పువ్వాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం, బంగారు తెలంగాణే లక్ష్యంగా అనేక సంక్షేమాభివద్ధి పథకాలను అమలు చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం మాత్రం తెలంగాణ అభివద్ధి పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఆసరా పింఛన్, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లాంటి పథకాలను పంపిణి చేస్తుంటే, కేంద్రప్రభుత్వం పథకాలకు అడ్డు పడటమే కాకుండా ప్రజలకు కావాల్సిన అన్నింటి ధరలను పెంచేసుకుంటూ వెళ్తోందని అన్నారు. కేంద్రప్రభుత్వం పెంచిన ధరలకు సామాన్య ప్రజలు జీవించే అవకాశం లేకుండా పోయిందన్నారు. కేంద్రప్రభుత్వంకు, రాష్ట్ర ప్రభుత్వంకు తేడా అదేనని అన్నారు. అందుకే ప్రజలందరు ప్రజల మేలు కోరుకునే సీఎం కేసీఆర్, ఆయన టీమ్ సభ్యులను ఆశీర్వదించాలని, తద్వారా ఉమ్మడి జిల్లాలో మరింతగా అభివద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ రావు, డిసిసిపి చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలమ్మ సేవ షూరు

**- మైనారిటీ కుటుంబానికి అండగా వైఎస్ షర్మిలమ్మ**

**-వ్యక్తి గత సహాయకులు రవీందర్ రెడ్డి ఆర్థిక చేయూత**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

పాలేరు నియోజవర్గంలో పోటీ చేస్తానని చెప్పిన వైఎస్ షర్మిళ.. ఎన్నికల కోసం కసరత్తు షూరు చేశారు.. ఇప్పటికే స్థానికంగా నివాసం ఉండేందుకు ఖమ్మం రూరల్ మండల కేంద్రంలోని కరుణగిరి సమీపంలో స్వంతంగా ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఆమె.. త్వరలోక్యాంఫ్ కార్యాలయంను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఆమె పాలేరు ప్రజలను అకట్టుకునేందుకు, ప్రజల్లోకి వెళ్లేందుకు ఆమె సేవా కార్యక్రమాలు చేయనున్నారు. అందులో భాగంగానే చనిపోయిన కుటుంబాలకు భారీగా అర్థిక సహాయం చేసే పనిలో నిమగ్నమైయ్యారు.

**పార్టీ నాయకుడికి అర్థిక చేయూత**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పరిధిలోని నేలకొండపల్లి మండల వైఎస్సార్ తెలంగాణ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. ఆరిఫ్ నాయనమ్మ ఎస్కే హుస్సేన్ బి ఇటీవలే మరణించారు. వారి కుటుంబాన్ని వైయస్ షర్మిలమ్మ ఆదేశానుసారం వారి వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి పరామర్శించి హరిప్ కుటుంబానికి రూ.25 వేలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ వైయస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండలఅధ్యక్షుడు గుగులోతు రూప్లానాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సూరేపల్లి శ్రీను, బీసీ సెల్ నాయకులు బోయిన ఉపేందర్, ఎస్టీ సెల్ నాగేశ్వరావు మెదరమెట్ల కాశీ బ్రహ్మం, మాతంగి రాజేందర్, నేలకొండపల్లి కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనను జయప్రదం చేయాలి.

మండల కమిటీ ఆహ్వానం.



**తల్లాడ జనవరి 6 విజయం న్యూస్:**

తల్లాడ మండల పరిధిలోని నూతన బిటి రోడ్ల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న మంత్రులకు ఎంపీలకు ఘన స్వాగతం పలకాలని మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తల్లాడ గంగదేవిపాడు బీటీ రోడ్డు ప్రారంభానికి రాష్ట్ర మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ రానున్నారని, కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సొసైటీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మంత్రులు పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక నాగేశ్వరరావు, చిన్నబ్బాయి, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి మూకర ప్రసాదు, ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ రఘు, నాయకులు రాయల తిరుమలయ్య, ఇశ్రాయేలు, చల్లా నాగులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

**ఏన్కూరు, జనవరి 5 (విజయం న్యూస్)**

పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం సాయంత్రం ఏన్కూరు లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఇదే సమయంలో భగవాన్ నాయక్ తండాకు చెందిన వెంకటరమణ అనే వ్యక్తి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై దౌర్జన్యం చేస్తూ పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించాడు. కానిస్టేబుల్ వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ఏన్కూరు, జనవరి 5 (విజయం న్యూస్)**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని బురద రాఘవాపురం సమీపంలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో భద్రయ్య, రాము అనే ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. తిమ్మారావుపేట నుంచి ఏన్కూరు వైపు వస్తున్న ద్విచక్ర వాహనం, కోదండరామపురం తండా నుంచి తిమ్మారావుపేట వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆ రెండు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న కె భద్రయ్య, బి రాము అనే వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని ఖమ్మం హాస్పటల్ కు తరలించారు. భద్రయ్యది జూలూరుపాడు మండలం అన్నారుపాడు గ్రామం కాగా రాముది ఏన్కూరు మండలం కోదండ రామాపురం తండా గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# "కాంగ్రెస్ ఫ్లెక్సీలు ధ్వంసం చేయడం దారుణం"



**తిరుమలాయపాలెం, జనవరి 5 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు ధ్వంసం చేయడం దారుణం అని మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, జూలకంటి సాగర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాజా సత్యనారాయణ, బచ్చోడు ఎంపిటిసి పాప నాయక్, తిమ్మక్కపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరావు, జల్లెపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్, బచ్చోడు గ్రామ కాంగ్రెస్ నాయకులు రమణ, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, తిరుమలయపాలెం మండల యూత్ కోఆర్డినేటర్ బత్తుల రమేష్, యూత్ నాయకులు మోహన్, నాగుల మీరా, చందు, రమేష్, వేణు, వీరబాబు తెలిపారు

ప్రజాస్వామ్యంలో ఎవరు అయినా వారి వారి పార్టీని గౌరవించుకోవాలి కానీ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన రోజు ఫ్లెక్సీని చింపేస్తున్నారు ఆ ఫ్లెక్సీ పూర్తిగా ధ్వంసం చేస్తున్నారని దీనిపైన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం మరల వారం రోజుల తర్వాత మండల కేంద్రంలో ఉన్న మరొక ఫ్లెక్సీ మాయం కావడం జరిగింది అధికార పార్టీల ఫ్లెక్సీలు వ్యక్తిగత ఫ్లెక్సీలు ఉంటున్నాయి కానీ కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు ఉన్నం రాజశేఖర్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు మాత్రమే కనబడుటలేదు డిసెంబర్ 31 2022 ఉన్న అర్ధరాత్రి 12:25 నుండి 12:40మధ్యలో దమ్మాయిగూడెం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను పూర్తిగా ధ్వంసం చేసి రోడ్డు పక్కనే పడేశారు ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాము నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎస్సైని కోరారు ప్రజాస్వామ్యంలో ఇలా చేయడం దారుణం, అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీకి ఇంకో న్యాయమా అంటూ చట్టం అందరికి సమానమేనని ఫ్లెక్సీలను తొలగించిన వారిని పట్టుకొని కఠిన చర్యలు తీసుకోకపోతే తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు



# హలో జర్నలిస్ట్.. చలో హైదరాబాద్

### -రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ
### - టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**ఖమ్మం జనవరి 5(విజయంన్యూస్):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర ద్వితీయ మహాసభల వాల్ పోస్టర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 8న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలు అదేవిధంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పదవ ప్లీనరీ హైదరాబాద్ లోని పటాన్ చెరువు జిఎంఆర్ కన్వెన్షన్ లో జరగనున్నాయి. రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. మన రాష్ట్రం.. మన యూనియన్ పేరుతో జరుగుతున్న రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జనవరి 8న హైదరాబాదులోని పటాన్ చెరువు జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభం కానున్న రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇదే మహాసభలో మరో రెండు రోజులు జనవరి 9, 10న రాష్ట్ర నాయకత్వానికి సంబంధించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) 10వ ప్లీనరీ జరగనుందని తెలిపారు. 8న జరిగే రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు భారీగా హైదరాబాద్ కు తరలిరావాలని



ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మంతో పాటు ఆయా డివిజన్లలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, హైదరాబాద్ కు వచ్చే జర్నలిస్టులు తమ పేర్లును డివిజన్ల వారీగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రారవి, ఉపాధ్యక్షులువెన్నబోయిన సాంబశివరావు, టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శిలు వి.రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, నగర కమిటీప్రధానకార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్, కె.వి, షేక్ జానీపాషా, బిక్కి గోపి, సాయి, మందుల ఉపేందర్, కెమెరామెన్లు నాగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబంకు ట్రాన్స్ జెండర్‌లు ఆర్థిక సహాయం

**(ఖమ్మం-విజయంన్యూస్):**

మేము మనుషులం, మాలోను మానవత్వం ఉంది. ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు మేము సైతం అని, సేవ కార్యక్రమాల్లో ముందు ఉండే ఖమ్మం ట్రాన్స్ జేండర్స్ సంక్షేమ సంఘం మరో సారినిరూపించుకుంది. ఈ నెల 1 న నగరం లోని శ్రీనివాస నగర్ కు చెందిన ప్రవీణ్ కుమార్ రైలు క్రింద పడి ఆత్మహత్య చేసు కొన్నాడు. చేతికి ఎదిగిన కొడుకు చనీ పోవడం ఆ పేద కుటుంబం తీవ్ర విషాదం లో మునిగి పోయింది అపన్న హస్తం కోసం చూస్తోంది విషయం తెలుసుకొన్న ట్రాన్స్ జెండర్ లు వారీ నాయకులు దోమల మేరీ, సోని నేతృత్వం లో గురువారం ప్రవీణ్ కుటుంబం సభ్యులు ను పరామర్శించి ఓదార్చి వారికి రు 10 వెలు ఆర్థిక సహాయం అందచేశారు.



## బెల్లంకొండ చిన్నకోటయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర.



**తల్లాడ జనవరి 6 విజయం న్యూస్:**

తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఇటీవలే మరణించిన బెల్లంకొండ చిన్నకోటయ్యకు గురువారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నివాళులర్పించారు. ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ చిన్నకోటయ్య మంచి పేరు గడిచారని సూచించారు. బెల్లంకొండ చిన్నకోటయ్య కుమారులు మనవాళ్లు తాత మార్గంలోనే జీవిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రానున్న తరాలకు చిన్న కోటయ్య మార్గదర్శకంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డి, నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ పెరిక నాగేశ్వరరావు, వెంకట్ లాల్,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మేడి సీతారాములు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి



**ఏన్కూరు, జనవరి 5 (విజయం న్యూస్)**

ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు కోరారు. గురువారం ఏన్కూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన వరి ధాన్యం కల్లాల్లో ఆరబెట్టి అనేక రోజులు గడుస్తున్నప్పటికీ గన్ని సంచులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు వస్తే దాన్యం తడిసి రైతులు నష్టపోయే అవకాశం ఉన్నదని అన్నారు. కొనుగోళ్ళను వేగవంతం చేసి రైతుల్ని ఆదుకోవాలని నున్న నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం నాయక్, మెరుగు సత్యనారాయణ, దొంత బోయిన నాగేశ్వరరావు, రాములు, లెనిన్, తిరుమల రావు, నందూరి శ్రీను, భూక్య లక్ష్మ, తమ్మినేని వెంకటయ్య, కృష్ణారావు, నరసింహారావు, చిన్న జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మీర్చీ పంటలను శాస్త్రవేత్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీపీ

**తిరుమలాయపాలెం, జనవరి 5 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోపాయిగూడెంలో మీర్చి పంటలను సాగుచేసి నల్లీ వ్యాధీతో నష్టపోయిన రైతుల మీర్చి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతో పంట నష్టంవాటిల్లిందని రైతులు ఆందోళన చెందకుండా సాంప్రదాయ ఎరువులను వాడాలనీ, నకిలీ ఎరువులు,నకిలీ విత్తనాలతో రైతులు జాగ్రత్తగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతులకు మేలు చేసేవిధంగా రైతు పంటలకు గిట్టుబాటుధరలు కల్పిస్తుందనీ,విద్యుత్ సరఫరా నిరంతరం అందిస్తుందనీ,రైతు బంధు ద్వారా పెట్టుబడులకు అర్థిక సహకారాన్ని అందిస్తుందనీ, రైతుభీమను అమలుచేస్తున్న ఎకైక రాష్ట్రంగా తెలంగాణ అగ్రస్థానంలో ఉందనీ అన్నారు వ్యవసాయ,ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో మీర్చి పంటలలను కేంద్ర పరిశోధన బృంధంతో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో కేంద్ర పరీశోధన అధికారులు,స్థానిక మీర్చిపంట సాగు చేసే రైతులు,మండల వ్యవసాయ అధికారులు తదితరులుపాల్గొన్నారు



# సమిష్టి కృషితో 'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి..

-ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డుల్లో కంటి పరీక్షల క్యాంపులు.
నిర్వహణ తేదీలు తెలిపేలా రేషన్ షాప్స్,
-పంచాయతీ ఆఫీసుల వద్ద బోర్డుల ఏర్పాటు చెయ్యాలి.
-క్యాంపులు నిర్వహణ షెడ్యూలు ముందుగానే పంపిణీ చేయాలి.
-సీఎం కేసీఆర్ ఆలోచన అందత్వ రహిత తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేద్దాం.-
-ఈనెల 18 నుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్..





(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను అదేశించారు. ఈ నెల 18వ తేదీ నుండి వంద రోజుల పాటు (పని దినాలు)రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం పై కొత్తగూడెం క్లబ్ నందు కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్లు, అదనపు కలెక్టర్, డీ ఎం %ఆ% హెచ్ ఓ, ఇతర శాఖల అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి కంటి వెలుగు %ఖుజూజూ% తో కూడిన ట్యాబ్ లను పంపిణి అందజేశారు. అనంతరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ: గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆలోచన నుండి రూపుదిద్దుకున్న అధ్భుత కార్యక్రమం కంటి వెలుగు అని కొనియాడారు. కంటి చూపు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికి తెలిసిందే అని, మానవతా దృక్పథంతో కూడిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో నూటికి నూరు శాతం విజయవంతం చేసేందుకు అంకిత భావంతో కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులందరిని భాగస్వాములు చేయాలన్నారు.మొదటి విడతలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా గిన్నిస్ రికార్డులో నమోదయ్యే తరహాలో ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో కోటీ 54 లక్షల మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి, 50 లక్షల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం అరుదైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు. ఇదే స్పూర్తితో ఈ నెల 18 నుండి మలివిడతగా ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకుని, తదనుగుణంగా ముందుకెళ్ళాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్లాన్ చేసుకోవాలని, అదనపు బృందాలు సిద్దంగా ఉండాలన్నారు. 1 శాతం బఫర్ టీమ్ (అడ్వాన్స్ టీమ్) లు పెట్టుకోవాలన్నారు. బృందాలకు అవసరం అయ్యే ఏర్పాట్లు చేయాలనీ, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పూర్తి చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు అయ్యేలా అందరం కృషి చేద్దాం అనీ పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధుల చురుకైన భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం కావడం సాధ్యమవుతుందని సీఎం కేసీఆర్ ఉద్దేశ్యం కాబట్టి, అందరం కలిసి పని చేసి, కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని కోరారు. రెండవ విడత కంటి వెలుగు ను విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 481 గ్రామాల్లో 48 టీమ్స్ ద్వారా 7.90లక్షల మందికి చికిత్స అందించనున్నమని, అందుకు తగు ఏర్పాట్లు చేశామని, సిబ్బందికి పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమం ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు.ఈ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, హరిప్రియ నాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కొత్తగూడెం, ఇల్లందు మున్సిపల్ చైర్మన్లు కాపు సీతామాలక్ష్మీ, దమ్మలపాటి వెంకటేశ్వర్లు, డీఎంఅండ్ హెచ్ఓ శిరీష, డీసీహెచ్ఎస్ రవి బాబు, డీఆర్వో అశోక్ చక్రవర్తి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జూపల్లి కిరణ్ జన్మదిన వేడుకలు.



అశ్వాపురం, జనవరి 5, (విజయం న్యూస్)
మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలక వెంకటరమయ్య, ఐతం సత్యనారాయణ, బానోత్ రాందాస్, భూక్యా చంద్రు, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె నయీమ్, మండల యువజన విభాగం ఉప అధ్యక్షులు రాసాల రమేష్, లకావత్ రామారావు, యువజన నాయకులు నజీర్ సొను, రాసాల నరేష్, ఇసంపల్లి పున్నారావు,మందా హుస్సేన్, దాసరి దాసు, పసుల శివకృష్ణ యాదవ్,కన్నెబోయేన వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేష్, రావుల అజయ్, కలవా విజయ్ రాజు, మోదుగు వంశీ, ప్రశాంత్, గజ్జి లోహిత్,కోంద్రు సురేష్,కాల్వ సంసోన్, మేకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి......

చంద్రుగొండ జనవరి05
(విజయం న్యూస్ ):-



ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి చెందిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మద్దుకూరు గ్రామానికి చెందిన కుంజా రామక్రిష్ణ, క్రిష్ణవేణి దంపతులకు నాలుగేండ్ల కుమారుడు జర్షల్ (సన్ని), ఏడాదిన్నర శాన్వి కుమార్తె కలదు. రామక్రిష్ణ చర్చి పాస్టర్ కాగ, భార్య క్రిష్ణవేణి ఇంటి వద్ద సాయంత్రం సమయంలో చిన్న పిల్లలకు ట్యూషన్ చెబుతుంటుంది . గురువారం మధ్యాహ్నం అన్నపురెడ్డిపల్లి మండలం భీమునిగూడెం గ్రామంలో జరిగే శుభకార్యానికి భార్యభర్తలు కలిసి వెళ్లారు. కుమార్తె శాన్వి( 18 నెలలు)ను నాయనమ్మ లక్ష్మి దగ్గర ఉంచి వెళ్లారు. సుమారు సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో ట్యూషన్ కు వచ్చిన పిల్లలతో కలిసి కుంజా శాన్వి ఆటడుతుండగా, నాయనయ్య ఇంట్లో పనిలో నిమగ్నమైంది. కొంత సమయం గడిసిన తరువాత చిన్నారి శాన్వి కనపడకపోవడంతో తోటి పిల్లలను అడగ్గా ఇక్కడే ఆడుకుందని చెప్పగా, ఎంత వెతికిన కనపడకపోవడంతో, అప్పుడే ఇంటికి చేరుకున్న
తల్లి దండ్రులు రామక్రిష్ణ. క్రిష్ణవేణిలు శాన్వి కనపడకపోయిన విషయాన్ని తెలుసుకొని ఆందోళన పడ్డారు. ఈ క్రమంలో పక్క ఇంటిలోని నీటి తొట్టిలో పడి ఉన్న విషయాన్ని గమనించి, హుటహుటిన కొత్తగూడెం తరలించగా, అప్పటికే చిన్నారి చనిపోయిన విషయాన్ని వైద్యులు దృవీకరించారు. దీంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.



## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం.

అశ్వాపురం, జనవరి 5, (విజయం న్యూస్) మండలంలోని మొండికుంట గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గ పాలక్ గా



రాష్ట్ర పార్టీ నియమించిన దేవరకొండ ప్రాంతానికి చెందిన కేతావత్ లాలూ నాయక్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ఈనెల 7వ తేదీన మణుగూరులో నిర్వహించే పోలింగ్ బూత్ కమిటీల విస్తృత స్థాయి సమావేశానికి భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వర్చువల్ గా హాజరై మాట్లాడతారని ఈ సమావేశానికి మండలంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాం నాయక్, జిల్లా కార్యదర్శి బత్తుల రామకృష్ణ, బిఎంఎస్ నాయకులు భూక్య వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాటి చంద్రశేఖర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సురకంటి లింగారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమకృష్ణకుమారి, కొండ బత్తుల మార్కండేయులు, కొల్లు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలతోనే విద్యార్ధులకు మంచి భవిష్యత్

-విద్యాశాఖపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్దవహించింది
-ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యం
-టీఎల్.ఎం మేళ ను ప్రారంభించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ



(కూసుమంచి(పాలేరు)-విజయంన్యూస్)
విద్యాప్రమాణాలతోనే విద్యార్ధులకు మంచి భవిష్యత్ ఉంటుందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. విద్యాశాఖపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సారించిందన్నారు. కూసుమంచి మండల స్థాయి టి.ఎల్. ఎం మేళ పాలేరు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సులువుగా బోధన చేయడానికి బోధన అభ్యసన సామాగ్రి ఉపయోగపడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను విద్యార్ధులు అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు .ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామాగ్రిని ఉపయోగించి విద్యార్ధులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలని సూచించారు. విద్యార్థులను అభినందించారు. విద్యార్ధులను చిన్నచిన్న ప్రశ్నలు అడిగి నగదు బహుమతి అందించారు. విద్యార్ధులు చక్కగా ఉన్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్ నమూనాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బీవీ రామాచారి, నోడల్ ఆఫీసర్ బి శ్రీనివాస్, ఎంత కాదు అంటాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భూలక్ష్మి,రేలా విక్రం రెడ్డి, రామచంద్రు ,పాలేరు



సర్పంచి ఎడవల్లి మంగమ్మ ,ఎస్ఎంసి చైర్మన్ ఎస్ కే జిలాని, గ్రామ పెద్దలు ఎడవల్లి రమణారెడ్డి, మండలంలోని 59 పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు నాగేశ్వరరావు, శీలం అంజి, రవి కిరణ్, కృష్ణారావు, దేవేందర్, సీఆర్పీలు, ఎమ్మార్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీలకు అదనపు నిర్మాణాలు

-నిధులను మంజూరు చేసిన ప్రభుత్వం
-రాష్ట్రంలోని ఐదు ప్రధాన ఆసుపత్రులకు రూ. 34.38 కోట్లు.
-ఖమ్మం రూ.8.05 కొట్లు మంజూరు చేసిన ప్రభుత్వం..
-పరిపాలన అనుమతులు ఇస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు
-హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్






(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ముందడుగు వేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కళాశాల ను ఎర్పాటు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం నిర్విరామంగా పని చేస్తుంది. ఇప్పటికే ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాల ను మంజూరు చేసిన ప్రభుత్వం, ఆయా కళాశాల నిర్వహణ నిమిత్తం ప్రస్తుత కలెక్టరేట్ నుండి ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించాలని యోచించిన దరిమిలా ఆయా భావనంకు మరమ్మతులు చేపట్టేందుకు రూ.8.05 కొట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.తన విజ్ఞప్తి మేరకు ఆయా నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్ లోని ప్రధాన ఆసుపత్రులకు రూ. 34.38 కోట్లు మంజూరు చేయగా, ఖమ్మం రూ.8.05 కొట్లు ప్రభుత్వం మంజూరు చేసి, పరిపాలన అనుమతులు ఇస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు.

గడిచిన ఒక్క ఏడాదిలోనే 8 మెడికల్ కాలేజీలు ప్రారంబించి తెలంగాణ ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తూ, సూపర్ స్పెషాలిటీ సేవలతో పాటు వైద్య విద్యను చేరువ చేస్తున్న సీఎం కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా శిలాసాగరపు కోటయ్య ప్రథమ వర్ధంతి




కామేపల్లి జనవరి 05 (విజయం న్యూస్)
పొన్నెకల్ గ్రామంలో సర్పంచ్ శిలాసాగరపు కోటయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ పొన్నకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్నాయకులు పాల్గొని కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం మండల అధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికై అనతి కాలంలోనే మంచి పేరు తెచ్చుకొని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సహాయపడుతూ గ్రామపంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటంలో వారి పాత్ర మరువలేని ఈ సందర్భంగా పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో తుది శ్వాస వరకు పార్టీలో ఉండి కార్యకర్తలకు ఆదర్శవంతంగా నిలిచి భౌతికంగా మా మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, వారి లేని లోటు వారి కుటుంబానికే కాదు ఈ గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిలాసాగర్పు రజిత, ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మాలోతు శంకర్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు వరి కోళ్ల సైదులు, మండల యువజన శాఖ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ పాత లింగాల సర్పంచ్ కిన్నెర నాగయ్య పొన్నెకల్లు గ్రామ శాఖ అధ్యక్షులుమల్లెల వసంతరావు, యూత్ నాయకులు వల్లభనేని అశోక్ వార్డ్ మెంబర్లు శిలా సాగరపు నాగేశ్వరావు, నూకల శ్రావణ్ గుగులోతు వీరన్న, కుర్ర శ్రీకాంత్, %ు%నాగయ్య, బి రమేష్, ఏ రమేష్, కుర్రరమేష్, మాజీ సర్పంచ్ మున్నా నాయక్ అనుమంచినేని లింగన్న నూకల అప్పారావు, వల్లభనేని అప్పారావు వడియాల వెంకటరెడ్డి దొడ్ల వేణు మాలోతు బాబు సింగ్, ఆ లోతు మోహన్, ఆ లోతు శివ, లావుడియా వినోద్ మాలపోలు చంద్రశేఖర్ గింజల వీరారెడ్డిగింజల వెంకటరెడ్డి, దుత్తుల పాపులు, భాను, %ఎష్ట్ర% వెంకట్ రెడ్డి, సత్యమయ్య, గిన్నె నర్సిరెడ్డి, మల్లాది వెంకన్న మంద సుందరం రంగయ్య , అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన పొడెం వీరయ్య

## ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

(భద్రాచలం-విజయంన్యూస్)
భద్రాచలం ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పోదెం వీరయ్య నూతన సంవత్సరం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ వారి క్యాంపు ఆఫీస్ కు వెళ్లిన భద్రాచలం ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, నాయకులు బలుసు సతీష్, తెల్లం నరేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు



# ఎడ్యుకేషన్ మినిస్టర్ సబిత ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందించిన బీసీ నేతలు.

## గురుకుల లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అలాగే పిల్లలకు పౌష్టికాహారం అందించాలి .

(ఖమ్మం-విజయంన్యూస్):
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన హైదరాబాదులో ఎడ్యుకేషన్ మినిస్టర్ సబిత ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులలో టెక్నికల్, నాన్ టెక్నికల్ కు సంబంధించిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ లు కోరాటం జరిగింది. ఖమ్మం జిల్లా గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలంటే టీచర్లు కావాలి కనుక ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అలాగే మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. పిల్లలకు సరిగ్గా పౌష్టికాహారం అందగా ఇబ్బంది పడుతున్నారని కావున అట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు లేక కార్పొరేట్ స్కూళ్లలో పిల్లలను చదివించలేక పేద, బడుగు, బలహీన వర్గాల జాతి బిడ్డలు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఎదురవుతుంది కనుక తక్షణమే సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రతిష్టంగా ఏర్పాటు చేయాలని కోరారు.



# రోడ్ల అభివృద్ధికి ఎంపి నామ కృషి

(ఖమ్మం-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాలో పలు రహదారుల మంజూరు కోసం పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు కృషి చేశారు. రోడ్లు మంజూరు కోసం ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ప్రత్యేకించి పలుమార్లు కలిసి, విన్నవించి, లేఖలు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పలు విడతలుగా కేంద్ర మంత్రికి లేఖలు అందజేయడం జరిగింది. నామ కృషి ఫలితంగా ఈశ్వరమాధారం - భగవత్వీడు - మద్దివారి గూడెం రోడ్డు నిర్మాణానికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.15 కోట్లు మంజూరయ్యాయి. అలాగే వైరా నియోజకవర్గం పరిధిలోని కొణిజర్ల - చింతకాని 15.5 కి.మీ. రోడ్డు వెడల్పు, బలోపేతానికి రూ.20 కోట్లు మంజూరు చేయించడం జరిగింది. ఖమ్మం - అశ్వారావుపేట జాతీయ గ్రీన్ ఫీల్డ్ రహదారికి అంతర్భాంగా నిర్మిస్తున్న ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారిలో కల్లూరు మండలంలోని లింగాల గ్రామం వద్ద ఒక ఎగ్జిస్ట్, వేంసూరు. మండలంలో మరొక ఎగ్జిస్ట్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి, విన్నవించగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా ఈ జాతీయ రహదారి మార్గంలోని పినపాక, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, నత్తుపల్లి పట్టణాల పరిధిలో అంతర్గత రోడ్లను విస్తరించడంతో పాటు మురుగు నీటి కాల్వలనూ పూర్తిగా నిర్మించి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కూడా కేంద్ర మంత్రిని ఒప్పించారు. అంతేకాకుండ ఎర్రుపాలెం జమలాపురం - చంద్రుగొండ రోడ్డు వెడల్పుతో పాటు వెంకటగిరి - కూనుమంచి రోడ్, బోనకల్ - ఆళ్లపాడు - రాయన్నపేట- వంగవీడు రోడ్డు, ఎర్రుపాలెం మండల కేంద్రం, పల్లెగూడెం - మంగళగూడెం రోడ్ల వెడల్పు, అభివృద్ధికి ఎంపీ నామ పెద్ద ఎత్తున కేంద్ర మంత్రికి ప్రతిపాదించి, కృషి చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో 11 కి.మీ. మేర రూ.92.50 కోట్లతో అశ్వారావుపేట - బూర్గంపాడు రోడ్డు, ఖమ్మం - దేవరపల్లి రోడ్డులోని అశ్వారావుపేట టౌన్ లిమిట్స్, మందలపల్లి లో రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్ కోసం ఎంపీ నామ చేసిన ప్రతిపాదనలకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా భద్రాచలం నుంచి అశ్వారావుపేట 84 కి. మీ. స్టేట్ హైవేను జాతీయ రహదారులుగా మార్చాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖకు సానుకూల స్పందన లభించింది. ఇంకా జిల్లాలో నిర్మాణంలో ఉన్న అన్ని జాతీయ రహదారుల కోసం ఎంపీ నామ చేసిన విశేష కృషి ఫలించింది.



నేడు జిల్లాలో ఎంపీ నామ పర్యటన

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్యతో కలిసి, ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండలం ఈశ్వరమాధారం - భగవత్ వీడు - మద్దివారిగూడెం రోడ్డుకు,రాజుపేట - పెరికశింగారం కనెక్టింగ్ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో నామ పాల్గొంటారు. అనంతరం దానవాయిగూడెం -పాపటపల్లి రోడ్డుకు శంకుస్థాపన తర్వాత ఖమ్మం 60 డివిజన్ రామన్నపేటలో జరిగే సభలో మంత్రులతో కలసినామ పాల్గొంటారు. మధ్యాహ్నం తర్వాత తల్లాడ- గంగదేవిపాడు రోడ్డుకు, కల్లూరు మండలం చెన్నూరు - రంగాపురం రోడ్డుకు, కుర్నవల్లి - ఉమ్మడిదేవరపల్లి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాల్లో నామ పాల్గొంటారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

# సత్తుపల్లి మున్సిపాలిటికి రూ.26.94 కోట్లకు అనుమతులు

### టీయుఎఫ్ఐడీసీ పనులపై సమీక్షించిన కలెక్టర్



ఖమ్మం, జనవరి 5(విజయంన్యూస్):

తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సత్తుపల్లి మునిసిపాలిటీ లో రూ. 26.94 కోట్లతో పనులను చేపట్టుటకు అనుమతులు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మునిసిపల్ ఇంజనీర్లతో టియుఎఫ్ఐడిసి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లి మునిసిపాలిటి కి టియుఎఫ్ఐడిసి ద్వారా అనుమతులు వచ్చిన పనులను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇట్టి పనుల్లో అంబేద్కర్ ఆడిటోరియం కమ్ లైబ్రరీ, గాంధీనగర్ కమ్యూనిటీ హాల్, వివేకానంద సెంటర్ ఫర్ ఎక్సేలెన్స్, మాడ్రన్ లాండ్రీ మార్ట్/ధోభీ ఘాట్, ఫుట్ పాత్ ల అభివృద్ధి, ఎల్ఇడి వీధి దీపాలు, డంప్ యార్డ్ అభివృద్ధి, స్ట్రాం వాటర్ డ్రెయిన్స్, షాపింగ్ కాంప్లెక్స్ లు, బిటి రోడ్స్, 23 వార్డుల్లో సిసి రోడ్లు, డ్రెయిన్స్, షాదీఖానా భవన నిర్మాణం, పార్కులు, తామర చెరువు, ట్యా%శీ%క్ బండ్ అభివృద్ధి తదితర పనులు ఉన్నట్లు ఆయన అన్నారు. అన్ని పనులు మునిసిపాలిటీ పరిధిలో చేపట్టాలని, డంప్ యార్డ్, ఎస్టీపి, వైకుంఠదామం తదితర పనులు మునిసిపాలిటీ పరిధి అవతల చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఇ నవీన్, సత్తుపల్లి మునిసిపల్ ఏఇ సురేష్ తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక గొర్రెల సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

## మేకల మల్లి బాబు యాదవ్

ఖమ్మం జనవరి 04( విజయం న్యూస్)

జిల్లాలోని 332 ప్రాథమిక గొర్రెల సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, గొర్రెలకు బదులు నగదు బదిలీ పంపిణీ చేయాలని, మున్సిపాలిటీలో గొర్రెలకు బదులు పాడి గేదెలను పంపిణీ చేయాలని గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, జిల్లాయాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్ లు గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో గొర్రెల సంఘాలకు పాలకవర్గం లేక సంవత్సరాలు గడిచిపోయిందని, వెంటనే ఎన్నికలు కార్యక్రమం చేపట్టాలని, రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో డీడీలు తీసి ఉన్నవారికి గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేయాలని, చనిపోయిన సభ్యుడి భార్యకు ఋణం మంజూరు చేయాలని మున్సిపాలిటీలో పాడి గేదెలను పంపిణీ చేయాలని, గొర్రెలకు డి వార్మింగ్ కార్యక్రమం ద్వారా సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల మందు పోయాలని, గొర్రెల మార్కెట్ యార్డు అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని కల్పించాలని ,, పశువుల మాదిరిగా ప్రతి గొర్రెకు




ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పథకం కింద గొర్రెలకు షెడ్లు ఏర్పాటు చేయాలని పశువర్ధక జెడి కి వినతి పత్రం, సమర్పించారు.జెడి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వాహణకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జెడి తెలిపారు.మృతి చెందిన గొర్రెల పెంపకం దారులకుమరణ ధ్రువీకరణ పత్రం సమర్పించినట్లయితే ఎక్స్గ్రేషియా చెల్లిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ప్రభుత్వం నుండి ఆదేశాలుఅందినట్లయితే పాడి గేదెలు పంపిణీ చేస్తామని, తెలిపారని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు పోదిల సతీష్, జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి గూదె భద్రయ్య ,డైరెక్టర్లు మల్లెబోయిన శ్రీనివాస్,బట్ట కోటేశ్వరరావు, జోనబోయిన పాపయ్య,సత్తి వెంకన్న, గుండెబోయిన ముత్తయ్య, వీరబోయిన సంగయ్య తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ ను కలిసి క్యాలెండర్ ను అవిష్కరించిన మద్ది శ్రీనివాస్

(రఘునాథపాలెం-విజయంన్యూస్)

ఖమ్మం జిలా కలెక్టర్, వి.పి. గౌతమ్ ను పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షు తెలిపారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన కోర్ట్ క్యాలెండరు -2023 ని కలెక్టర్ చేతుల మీదగా అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.



# డ్రమ్ సీడర్ పద్ధతిని రైతులు వినియోగించండి

### క్షేత్రస్థాయి ప్రదర్శన చేసిన కూసుమంచి ఏడీఏ విజయచందర్



(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి మండలంలోని పోచారం గ్రామంలో పల్లె మంగమ్మ వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ పద్ధతి ద్వారా వరి వేసే పద్ధతిని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగిలో వరి వేయవలసిన రైతులందరూ నేరుగా విత్తె పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం లాభదాయకమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం డిజిటల్ గ్రీన్ లో రిజిస్టర్ చేసుకున్న మిర్చి రైతులతో చాట్ బాట్ రిజిస్ట్రేషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయిరాం సి ఆర్ పి చిరంజీవి మరియు రైతులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఇద్దరు మంత్రుల పర్యటన

**పాలేరు, ఖమ్మం, సత్తుపల్లి నియోజకవర్గంలో**

**పర్యటించనున్న ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్**

**బీటీ, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించనున్న మంత్రులు**

**రామన్న పేటలో పబ్లిక్ మీటింగ్**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మంజిల్లాలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం ఇద్దరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యలు పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ను విడుదల చేశారు. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లాలో రోజంతా పర్యటించనున్నారు. ప్రశాంత్ రెడ్డి ఖమ్మం వస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెళ్లి, ప్రశాంత్ రెడ్డికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డితో కలిసి స్వాగతం పలకనున్నారు. అనంతరం పాలేరు ఎమ్మెల్యే స్వగ్రామమైన రాజుపేట, ఈశ్వరమాదారం గ్రామంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈశ్వరమాదారం గ్రామంలోని భగత్ వీడు, మద్దివారిగూడెం రోడ్డులో హైలేవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రాజుపేట నుంచి పెరికసింగారం వరకు కనక్టీవిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే ఖమ్మంలోని ధనువాయిగూడెం లో ఖమ్మం-పాపటపల్లి, వయా దనువాయిగూడెం, రామన్నపేట, కామంచికల్ కు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన





చేయనున్నారు. అనంతరం రామన్నపేటలో జరిగే బహిరంగ సభలో ఇద్దరు మంత్రులు హాజరు కానున్నారు. అక్కడ నుంచి నెహ్రూనగర్ లో ఏర్పాటు చేసిన లంచ్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడలో తల్లాడ నుంచి గంగదేవిపాడు వరకు నిర్మాణం చేసే రహధారి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కల్లూరు మండలంలో కుర్నవెల్లి గ్రామంలో కుర్నవెల్లి నుంచి ఉమ్మడిదేవరపల్లి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. అందుకు గాను తెలంగాణ ప్రభుత్వాధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. సంబంధిత స్థానిక అధికారులు రహదారి నిర్మాణ పనులకు వేగవంతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఇద్దరు మంత్రుల పర్యటను జయప్రదం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాల్వంచలో నూతన సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ.

**(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి-విజయంన్యూస్)**

రానున్న రోజులలో ఆర్టీసీని మరింత బలోపేతం చేయడంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధునాతన సౌకర్యాలతో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో రూ.41 లక్షలతో ఆర్టీసీ బస్టాండు మరమ్మత్తులతో పాటు నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాల్వంచలో నూతన సూపర్ లగ్జరీ బస్ లను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు.టి.ఎస్.ఆర్టీసీ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడగలిగిందని, సమస్యల్ని అధిగమించేందుకు తాము కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సురక్షిత ప్రయాణానికి టి.ఎస్.ఆర్టీసీ నిదర్శనమని, ప్రయాణీకులకు వారి వారి గమ్యస్థానాలకు చేర్చడమే కాకుండా అధునాతన సౌకర్యాలతో కూడిన బస్సులను కూడా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అధునాతన సౌకర్యాలతో




ప్రయాణీకులకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. ప్రయాణీకులకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా పయనించేందుకు కసరత్తు చేస్తోందని పేర్కొన్నారు

# మతోన్మాధ శక్తులను ఓడించేందుకు వామపక్ష శక్తులు ఐక్యం కావాలి.

**- మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం బాబురావు.**

**(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి-విజయంన్యూస్)**

మతోన్మాధ శక్తులను ఓడించడానికి వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యం కావాలని మాజీ పార్లమెంట్ సభ్యులు సిపిఎం రాష్ట్ర నాయకులు మిడియం బాబురావు పిలుపునిచ్చారు. స్థానిక మంచికంటి భవన్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అద్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మత విద్వేశాలు రెచ్చగొడుతూ ప్రజలను విచ్చిన్నం చేస్తున్నదని విమర్శించారు. దేశానికి మతోన్మాధ ప్రమాదం పొంచి ఉందని బిజెపితో దేశ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని అయన విమర్శించారు. విధానాల ప్రాతిపదికన బిజెపిని ఓడించే వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యమై మతోన్మాధ ప్రమాదం నుండి దేశాన్ని కాపాడాల్సిన భాద్యత ఉందని అయన గుర్తు చేసారు. బలమైన ప్రతిపక్షం లేకపోవడం వలనే బిజెపి ఏకపక్షంగా తన దూకుడుని పెంచిందని దానికి కల్లెం వేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడ్డుకోవాలని బిజెపిని వ్యతిరేకించే శక్తులు ఏకం కావాలని అయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముస్లింల సంఖ్య ఎక్కువగా ఉండటం వలన బిజెపికి అవకాశం ఇస్తే మతఘర్షణలు జరుగుతాయన్నారు. ప్రజల దైనందిన సమస్యలను పక్కదారి పట్టించడానికి మతాన్ని తమ రాజకీయాలకు అనుకూలంగా వాడుకుంటున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని, ఉపాధి అవకాశాలు తగ్గాయని వీటి గురించి చర్చ జరగాలని రాజకీయాలంటే ఓట్లు, సీట్లు మాత్రమే కాదని ప్రజల బతుకు మార్చే విధానాలు అవసరమని వాటి ప్రాతిపదికన రాజకీయ చర్చ జరగాలని సూచించారు.




ఉమ్మడి ఖమ్మం జిల్లా అభ్యుదయ శక్తులకు ప్రశ్నించే గొంతులకు నిలయమని కానీ ఇటీవల కొందరు జిల్లా నాయకులు ఈ సాంప్రదాయన్ని వదిలేసి తమ స్వార్ధం కోసం మతోన్మాధ రాజకీయాల వైపు ప్రయాణం చేసే ఆలోచనలో ఉన్నారన్నారు. ఈ నిర్ణయం తాత్కలికంగా ప్రయోజనంగా భావించినప్పటికీ భవిష్యత్‌లో తీవ్రమైన నష్టం చవిచూడాల్సి వస్తుందని, గతంలో కూడా రాష్ట్రమంతా ఒక ఆలోచన చేసినప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక ఆలోచన చేసిన చైతన్యం ఉందని ఆయన గుర్తు చేసారు. జిల్లాలో బిజెపిని రానివ్వబోమని బిజెపికి వ్యతిరేకంగా కలిసి వచ్చె శక్తులతో కలిసి పోరాడుతామని ఆయన పిలునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీనియర్ నాయకులు కాసాని అయిలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎజె.రమేష్, యంబి.నర్సారెడ్డి, కె.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కున్సోత్ ధర్మా, కొండపల్లి శ్రీదర్, ఆబ్దుల్ నబి, పద్మ, సున్నం గంగ, నిమ్మల వెంకన్న, పిట్టల ఆర్జున్, రేపాకుల శ్రీను, భూక్య రమేష్, వీర్ల రమేష్, బత్తుల వెంకటేశ్వర్లు, యసా నరేష్, దొడ్డా లక్ష్మినారాయాణ, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజక వర్గ మాదిగల ఐక్య వేదిక అధ్యక్ష-కార్యదర్శిగా.... రావులపల్లి....గద్దల





**మణుగూరు, డిసెంబరు05 (విజయం న్యూస్):**

పినపాక నియోజక వర్గ మాదిగల ఐక్య వేదికసమావేశంబుధవారంమణుగూరు పట్టణంలో అందె వెంకటేశ్వర్లు ప్రాంగణంలోని స్నేహ గార్డెన్స్ లో సభాధ్యక్షులు సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించారు..ఈ సమావేశానికి పినపాక నియోజక వర్గంలో ఉన్నటువంటిఏడుమండలాల మాదిగ సోదరులు,ఉద్యోగులు,వివిధ సంఘాలనాయకులుహాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.అనంతరం నియోజక వర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పినపాక నియోజక వర్గ మాదిగల ఐక్య వేదిక అధ్యక్షులుగా రావులపల్లి రాంమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గద్దల నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులుగా ఇసంపల్లి కృష్ణ,గంగారపు రమేష్,పంది గంగాధర్,సహాయ కార్యదర్శి గా సత్రంపల్లి సాంబశివరావు, పొడుతూరి ప్రసాద్,బోయిళ్ళ రమణయ్య,పొడుతూరి విక్రమ్,సోంపల్లి తిరుపతి,కోశాధికారులు నల్లగట్ల రఘు,మిద్దెపాక యాదగిరి,ఉద్యోగ విభాగంకేసుపాకనరసింహారావు,అవులూరి రమేష్,మందా కోటేశ్వరరావు,ఎఫ్ సి కమిటీ సభ్యులుగానైనారపునాగేశ్వరరావు,బోయిళ్ళ వెంకటేశ్వర్లు,సిద్దేల తిరుమల రావు,ఈదునూరి రాజేష్,కుమార స్వామి,మీడియా విభాగం కొడారి వెంకటేశ్వర్లు,యువజన విభాగం గొల్లపల్లి నరేష్,బోయిళ్ళ రాజు,గౌరవ సలహాదారులుగా కుర్రి రాజేశ్వరరావు,బోయిళ్ళ రమణయ్య, కొత్తపల్లి సతీష్,సుంకనపల్లి నాగరాజు,కాజీపేట కృష్ణ,కనకయ్య,లింగంపల్లి రమేష్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఈవియం, వివిప్యాట్ గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ అనుదీప్

**(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి-విజయంన్యూస్)**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ కలెక్టరేట్ లోని ఈవియం, వివిప్యాట్ గోదాంను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి రాజకీయ నాయకుల సమక్షంలో ఈవియం, వివిప్యాట్ గోదాం తనిఖీ చేయడం జరుగుతుందని చెప్పారు. గోదాంలో ఉన్న అగ్నిమాపక నియంత్రికలను, సి సి కెమేరాలను ఈవియం, వివిప్యాట్లను ఆయన పరిశీలించారు. తనిఖీ అనంతరం ఈవియం, వి వి ఫ్యాట్ తనిఖీ రిజిష్టరులో సంతకం చేశారు. తనిఖీ నివేదికలను ఎన్నికల సంఘ కార్యాలయానికి పంపనున్నట్లు ఆయన వివరించారు. తనిఖీ అనంతరం గోదాంకు రాజకీయ నాయకుల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ అశోక్ చక్రవర్తి, ఏఓ గన్యా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు యంఎ రాజు, సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుండి సుధాకర్, బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్, బిఎస్పీ నుండి మాలోత్ వీరునాయక్, సిపిఐ నుండి శ్రీనివాసరెడ్డి, టిడిపి బొల్లోజు మోహనా చారి తదితరులు పాల్గొన్నారు.

